28-03-2023

విశాఖపట్నం

పేదలకు లక్షల సంఖ్యలో ఇళ్లు కడుతున్నాం

అక్కడ మౌలిక సదుపాయాలు ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది

స్థిరమైన విధానాలపై చక్కటి సూచనలు ఇవ్వండి

చిరకాలం నిలిచేలా మౌలిక సదుపాయాలు ఏర్పాటుపై తగిన ఆలోచనలు చేయండి

వర్టికల్ గ్రోత్ కన్నా హారిజాంటల్ గ్రోత్ ఉండాలి

దీనికి మార్గనిర్దేశం, సహకారం కావాలి

జి-20 దేశాల ప్రతినిధులను కోరిన సీఎం

విశాఖపట్నం:

విశాఖపట్నం రాడిసన్ బ్లూ హోటల్లో జి-20 రెండవ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ వర్కింగ్ గ్రూప్ సమావేశం. జి-20 తరపున వివిధ దేశాల నుంచి ప్రతినిధులు హాజరు.

సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడిన ముఖ్యమంత్రి శ్రీ వైయస్.జగన్

మౌలిక సదుపాయాలు రంగంమీద జి-20 వర్కింగ్ గ్రూపు సమావేశంమయ్యింది:

చాలా మంచి అంశం మీద వర్కింగ్ గ్రూపు చర్చిస్తోంది:

మా రాష్ట్రంలో భూమి లభ్యత చాలా ఉంది:

భూమి లభ్యత ఉన్న రాష్ట్రంలో ప్రతి ఒక్కరికీ ఇల్లు కల్పించాలి:

ఈ లక్ష్యం కోసం రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోంది:

మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక... మా ప్రభుత్వ పాలనలో చాలా పెద్ద సంఖ్యలో 30లక్షల మందికి ఇళ్ల పట్టాలు ఇచ్చాం:

దాదాపు 22 లక్షల ఇళ్లను కడుతున్నాం:

ఇళ్ల నిర్మాణ పనులు జోరుగా సాగుతున్నాయి:

ఇన్ని లక్షల ఇళ్లకు మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది:

డ్రైనేజీ, రోడ్లు, కరెంటు... ఇలా కనీస మౌలికసదుపాయాలను కల్పించడంలో స్థిరమైన విధానాలపై ఈ వర్కింగ్ గ్రూపు సమాలోచనలు చేయాలని కోరుతున్నాను:

ఖర్చును తగ్గించే, నాణ్యతమైన నిర్మాణాలు జరిగేలా... అదే సమయంలో అవి చిరకాలం ఉండేలా ఎలాంటి విధానాలను అనుసరించాలన్న దానిపై చర్చ చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను:

మీరంతా చర్చించి.. ఈ ప్రశ్నలకు సమాధానాలను కనుగొనేలా... సమిష్టిగా తగిన పరిష్కారాలను చూపుతారని ఆశిస్తున్నాను:

వర్టికల్ గ్రోత్‌కు భిన్నంగా ... హారిజాంటల్

గ్రోత్ ఉండాలన్నది నా అభిప్రాయం:

హారిజాంటల్ గ్రోత్‌కు కూడా సరైన మార్గనిర్దేశకత్వం, తగిన మద్ధతు అవసరం:

అప్పుడే అందమైన ఇళ్లు సాకారం అవుతాయి:

దీనిపై సరైన చర్చలు జరిపి.. సస్టెయినబుల్ పద్ధతులను సూచించాలని కోరుతున్నాను:

విశాఖపట్నంలో మీరు ఇక్కడ గడిపే సమయం చెరిగిపోలేని జ్ఞాపకంగా ఉండాలని ఆశిస్తున్నాను: